క్లుప్తంగా

విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: టీఎస్ఎస్‌పీడీసీఎల్ 11కేవీ ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏడీఈ విజయ్ భాస్కర్ అన్నారు. ఆజామాబాద్ ఫీడర్ పరిధిలో రాంనగర్‌గుండు, సీపీఎం ఆఫీస్, విద్యానగర్ పోస్టాఫీస్ తదితర ప్రాంతాల్లో 9.30 నుంచి 11.30 వరకు, మదర్‌డైరీ ఫీడర్ పరిధిలో రాంనగర్ క్రాస్‌రోడ్డు, జయరాంరెడ్డి, మదర్ హైస్కూల్, లక్ష్మమ్మ పార్కు తదితర ప్రాంతాల్లో ఉదయం 11.30 నుంచి 1.30 వరకు, ఆర్టీసీ క్రాస్‌రోడ్ ఫీడర్ పరిధిలో రిసాలా, హరినగర్, అంబేడ్కర్‌నగర్, అచ్చయ్యనగర్, ఏఆర్‌కేనగర్ తదితర ప్రాంతాల్లో 2.30 నుంచి 5గంటల వరకు, కేబుల్‌ఫీడర్ పరిధిలో రాంనగర్, ఘరుండా అపార్ట్‌మెంట్, శ్రీనివాస టెక్స్‌టైల్స్ తదితర ప్రాంతాల్లో 3 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం

చిక్కడపల్లి: చిక్కడపల్లిలో పేదలకు ఉచితంగా మధుమేహ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఎండీ డాక్టర్ ఎస్.వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం జరిగింది. పరీక్షలు చేయించుకున్నవారికి అవగాహన కల్పిస్తూ.. సలహాలు, సూచనలను ఇవ్వడంతో పాటు మధుమేహం కట్టడి, వాడాల్సిన మందులు తదితర వివరాలను తెలియజేశారు.

అభినందన

చిక్కడపల్లి: నల్లపోరడా జానపద గీత చిత్రీకరణ బృందానికి ప్రముఖ మిమిక్రీ కళాకారుడు బుర్రా మోహనకృష్ణను ఈ సందర్భంగా అభినందించారు. సోమవారం వేములవాడ రామన్న దేవాలయంలో దీప్తి బోగరాజు 'నల్ల పోరడా జానపదగీతం'లో నటించి అలరించారు. మహావీర్, సత్యశేఖర్, రోహిత్, బోగరాజు, పృథ్వీకృష్ణ, మాదురిరాథోడ్, ధనుష్ తదితరులున్నారు.

మనబస్తీ, మనబడిపై సమీక్ష



అంబర్‌పేట: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన మనబస్తీ, మనబడి పథకం అమలును వేగవంతం చేయాలని విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. సోమవారం ఆయన కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మనబస్తీ, మనబడి పథకంలో భాగంగా నియోజకవర్గంలో ఎంపిక చేసిన 7 పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కావాల్సిన బెంచీలు, బోర్డులు, నీటి అవసరాలు, భవనాల మరమ్మతు వంటి అంశాలపై సమీక్షించారు. డిప్యూటీ డీఈఓ విజయలక్ష్మి, డిప్యూటీ ఐఓఎస్ ఇక్బాల్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



కవాడిగూడ: నిరుపేద ప్రజలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు సూచించారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని భారత్ సేవాశ్రమ్ ఆధ్వర్యంలో 1000 మంది నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. డాక్టర్ గౌతమ్‌రావు, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ భారత్‌సేవాశ్రమ్ హైదరాబాద్ అధ్యక్షుడు స్వామి మునీశ్వరానంద, కార్యదర్శి స్వామి వేంకటేశ్వరానంద హాజరై దుప్పట్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. నిరుపేదలు, అనాథాశ్రమాలు రోడ్లపై జీవనం సాగించే వారిని ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. బీజేపీ నేతలు వెంకటేష్, పరిమళ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు మహేందర్‌బాబు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గంగపుత్ర, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీకి సన్మానం



చిక్కడపల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ పిలుపునిచ్చారు. సర్పంచ్‌ల ధర్నా, దీక్షలో పాల్గొన్న ఆయనను సోమవారం నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుర్రం శంకర్ మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. పార్టీ నాయకులు రాజునాయక్, రవీందర్ నాయక్, బాల, నాగభూషణం, సురేష్‌నాయక్, రమేష్ తదితరులున్నారు.

ముషీరాబాద్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

- గ్రంథాలయాల భవన నిర్మాణం, ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన
- హాజరైన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్



గ్రంథాలయ భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని, ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముషీరాబాద్: నగరంలోని గ్రంథాలయాలను అన్ని సౌకర్యాలు, వసతులతో ఎంతో గొప్పగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కవాడిగూడ డివిజన్ బండ మైసమ్మ నగర్‌లో రూ. 83లక్షలతో చేపట్టే నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.

- రాంనగర్ డివిజన్‌లోని బాకారంలో రూ. కోటితో చేపట్టనున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులు, భోలక్‌పూర్‌లో రూ.4.32కోట్లతో 'మన బస్తీ,మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి ప్రారంభించారు.
- ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. ఎంతో మందికి విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలకు గొప్ప చరిత్ర ఉందని అలాంటి గ్రంథాలయాలు నిరాదరణకు గురికావడంతో సరైన సౌకర్యాలు లేక పాఠకులు ఇబ్బంది పడుతున్నారన్నారు.
- తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నగరంలో మొత్తం 82 గ్రంథాలయాలు ఉండగా, వాటిలో శిథిలావస్థ, అద్దె భవనాల్లో ఉన్న 12 గ్రంథాలయాలకు రూ. 8 కోట్లతో నూతన భవనాల నిర్మాణం చేపట్టామన్నారు.
- ఇప్పటి దాకా మూడు గ్రంథాలయ భవనాల నిర్మాణ పనులను ప్రారంభించామని ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు.
- వేలాది రూపాయలను వెచ్చించి కోచింగ్ సెంటర్లకు వెళ్లలేని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.
- అభ్యర్థుల కోరిక మేరకు కొన్ని గ్రంథాలయాల పని సమయాన్ని పెంచామని పేర్కొన్నారు. మిగిలిన వాటిలో తాగునీరు, ఫర్నీచర్, విద్యుత్ సౌకర్యం వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు వివిధ గ్రంథాలయాల్లో ఖాళీ ఉద్యోగాలను త్వరలో భర్తీ చేస్తామన్నారు.
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, వసతులను సమకూర్చడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మనబస్తీ, మనబడి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.
- ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.4.32 కోట్లను కేటాయించిందని నేడు ఆ పనులను ప్రారంభించామని చెప్పారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ శ్రీధర్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, డీఈఓ రోహిణి, నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రసన్న, కార్యదర్శి పద్మజ, కార్పొరేటర్‌లు రచనశ్రీ, రవిచారి, బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహా, హరిబాబుయాదవ్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ ఎస్ఆర్‌టీ క్వార్టర్స్ చిన్నా బజార్ నుంచి హరిత అపార్ట్‌మెంట్ వరకు జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం డ్రైనేజీ పనులను రాకేష్ తదితర పార్టీ నాయకులు పరిశీలించారు. పార్టీ నాయకులు గడ్డమీది శ్రీనివాస్, గుండు జగదీశ్‌బాబు, రవిశంకర్‌గుప్తా, వేణుగోపాల్‌గుప్తా, వాటర్‌బోర్డ్ సేవరేజ్ విభాగం సూపర్‌వైజర్ మల్లేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

బాగ్ అంబర్‌పేట్‌లో..

అంబర్‌పేట: స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం డివిజన్‌లోని న్యూ వినాయక్‌నగర్‌లో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులతో స్థానికులకు తాగునీటి పైప్‌లైన్లు దెబ్బతిన్నాయని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఆమె సోమవారం పనులను పరిశీలించారు. నల్లా కనెక్షన్లు దెబ్బతినడంతో వాటికి తక్షణమే మరమ్మతులు చేయాలని కార్పొరేటర్ జలమండలి అధికారులకు సూచించారు. కలుషిత తాగునీటి సరఫరా అయ్యే ప్రమాదం ఉందని అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బీజేపీ నాయకులు జగన్, మణిచంద్‌గౌడ్, సంతోష్, రమణగౌడ్ తదితరులున్నారు.

హైందవం సహన శీలం నేర్పుతుంది



ఆధ్యాత్మిక వేత్త సురేష్ ఆత్మారాంను సన్మానిస్తున్న మధుసూధనాచారి తదితరులు

చిక్కడపల్లి: హైందవ ధర్మం సహన శీలం నేర్పుతుందని ప్రముఖులు, వక్తలు తెలిపారు. సోమవారం ఆధ్యాత్మిక, సామాజిక వేత్త సురేష్ ఆత్మారాంను సన్మానించారు. 100కు పైగా భక్తులు ఆయనను పల్లకిలో ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకుని వచ్చి 'హైందవ ధర్మసేవా రత్న' బిరుదుతో సత్కరించారు. గానసభ అధ్యక్షుడు కళాజనార్దనమూర్తి మాట్లాడుతూ.. లాక్‌డౌన్‌లో ఆయన వేలాది మందిని వైద్య పరంగా, ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు విద్యార్థులకు స్టేషనరీని అందజేశారన్నారు. గ్రంథాలయ పరిషత్ చైర్మన్ శ్రీధర్, అధికార భాషా సంఘ చైర్మన్ మంత్రి శ్రీదేవి, శాసన మండలి సభ్యుడు మధుసూధనాచారి, వంశీ రామరాజు పాల్గొన్నారు. మల్లాది ఉష బృందం 310 మందిచే గానగోష్ఠి సభికులను అలరించింది.

పేదల ఆకలి తీర్చడం అభినందనీయం



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: పేదల ఆకలి తీర్చేందుకు కందూరి కృష్ణ ఫౌండేషన్, సేఠ్‌మానిక్‌లాల్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు డాక్టర్ రవీంద్ర అన్నారు. సోమవారం చిక్కడపల్లిలో సుమారు 850 మంది పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవ అని సామాజిక సేవలో భాగస్వాములు కావడం హర్షనీయమన్నారు. ఫౌండేషన్ చైర్మన్ కందూరి కృష్ణ, కులకర్ణీ, నారాయణగౌడ్, డాక్టర్ మోహన్‌దాస్, కౌశిక్ తదితరులున్నారు.

ఓయూ విద్యార్థి నేతల ముందస్తు అరెస్టులు



దయాకర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

ఉస్మానియా యూనివర్సిటీ: చలో ప్రగతి భవన ముట్టడి పిలుపు మేరకు ఓయూ విద్యార్థి నేతలను ఆదివారం అర్ధరాత్రి నుంచే అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. యూనివర్సిటీ క్యాంపస్ హాస్టల్స్‌తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో నివాసముంటున్న ఓయూ విద్యార్థి నాయకులను అరెస్ట్ చేశారు. తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ ఫ్రంట్ చైర్మన్ చనగాని దయాకర్‌ను డీడీ కాలనీలో అరెస్ట్ చేయగా, భీంరావ్‌నాయక్‌ను వారసిగూడ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులను ఓయూ క్యాంపస్ హాస్టల్స్ నుంచి అరెస్ట్ చేసి సమీప పోలీసు స్టేషన్లకు తరలించారు. ఓయూ విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్ట్స్ కాలేజీ ఎదుట నిరసన తెలిపారు.

ప్రహరీల నిర్మాణాలకు వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అడ్డగుట్ట: ఈస్ట్‌మారేడుపల్లిలోని పార్కు స్థలాలకు ప్రహరీ నిర్మించాలని బీజేపీ నేతలు సోమవారం సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయానికి వెళ్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఈస్ట్‌మారేడుపల్లి లోని శ్రీ చైతన్య హైస్కూల్, ఫాస్ట్ హై స్కూల్ వెనుకవైపు ఉన్న మున్సిపల్ పార్కు స్థలాలకు ప్రహరీలు నిర్మించి అదే విధంగా పార్కు చుట్టూ నూతన రోడ్డు కూడా వేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిలో కోరగా జెడ్సీ సానుకూలంగా స్పందించాలరన్నారు. వినతి ఇచ్చిన వారిలో హంసరాజు, విజయ్, ఉదయ్ యాదవ్, రాజశేఖర్, వెంకటస్వామి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



చెక్కును అందజేస్తున్న పద్మారావుగౌడ్

అడ్డగుట్ట: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ అన్నారు. సోమవారం ఆయన కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మితో కలిసి నార్త్‌లాలాగూడ, శేషాపహాడ్, శాంతి నగర్, తుకారాంగేట్, గడ్డమీదిబస్తీ, సాయినగర్, వడ్డెరబస్తీ, మాంగ్‌గరోడి బస్తీ, ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌లో ఇంటింటికి వెళ్లి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లు భారంగా భావించకుండా ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పేరిట ఆసరా కల్పిస్తోందన్నారు. అనంతరం చంద్రశేఖర్ నగర్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి బస్తీలో రూ. 8.50 లక్షలతో చేపట్టనున్న సీవరేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం రమణారెడ్డి, డీజీఎం కృష్ణ, ఏఈ స్రవంతి, డిప్యూటీ ఎమ్మార్వో శివకుమార్, నేతలు లింగాని శ్రీను, నక్క మధు, శ్రీనివాస్‌గౌడ్, మనోహర్, సత్తయ్య, అమర్, రాజు, గీతాదయాకర్, ప్రవీణ్, మహ్మద్ పాల్గొన్నారు.

నటనం.. నవమోహనం



చిక్కడపల్లి: శరీర సౌష్టవానికి తగిన వేశధారణ, నటనలో మెలకువలు పద్యంతో శ్రీకృష్ణ తులాభారం పౌరాణిక పద్య నాటకం అలరించింది. శ్రీకృష్ణునిగా వెంకట్, నటి సత్యభామ సమ్మోహితులను చేశారు. శ్రీ భాస్కర కళానిలయం నిర్వహణలో భాగ్యనగర్ నృత్యోత్సవ్‌లో ఈ నాటకాన్ని సోమవారం ప్రదర్శించారు.

ఘంటసాల పుస్తకం బహూకరణ



చిక్కడపల్లి: శతాబ్ది గాయకుడు ఘంటసాల పేరిట రూపొందించిన పుస్తకాన్ని ప్రఖ్యాత సినీ నేపథ్యగాయని సుశీలకు అందజేశారు. కిన్నెర ఆర్ట్స్, నాద వినోద సంగీత అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉన్నతాధికారులు రాధాకృష్ణ దంపతులు, చల్లా సుబ్బారాయుడు దంపతులు ఘంటసాల పుస్తకాన్ని అందజేసి ఈ సందర్భంగా సత్కరించారు.

ధర్మాన్ని చెప్పేది భగవద్గీత

చిక్కడపల్లి: మానవుడు ఆచరించాల్సిన ధర్మాన్ని గురించి చెప్పే వేద సారాంశమే భగవద్గీత అని ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామి అన్నారు. సోమవారం గాంధీనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. భగవద్గీత ఒక మతానికి సంబంధించినది కాదని మానవాళి నుంచి మంచి భవిష్యత్తు నిర్మాణానికి మన పిల్లలందరికీ నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాసాశ్రమం పీఠాధిపతులు అసంగానందగిరిస్వామి, కమలేష్‌మహారాజ్, ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, మఠ అధ్యక్షుడు కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గుప్తా, కోశాధికారి ఎన్.హరికిషన్, కాశెట్టిపాండు గుప్తా, నాగభూషణం గుప్తా, అశోక్‌గుప్తా, నాగేష్‌రాజు, దయాకర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ తదితరులున్నారు.

విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తాం



రసూల్‌పురా: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వివిధ క్రీడల్లో ప్రోత్సహించడానికి అందించేందుకు కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. సోమవారం తిరుమలగిరి మండలం కార్ఖానా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో షటిల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్ క్రీడా మైదానాల ప్రారంభోత్సవానికి ఆయన హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియాతో కలిసి హాజరయ్యారు. అనంతరం ప్రకాష్ బాంటియా విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం మంజుల స్వర్ణ మాట్లాడుతూ.. పాఠశాల్లో సమస్యలను జంపన ప్రతాప్ దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి పాఠశాల్లో క్రీడా మైదానాలు అభివృద్ధి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, సురేందర్ రెడ్డి, షరక్, పద్మావతి, శ్రీదేవి, మడ్‌ఫోర్ట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశీర్వాదం పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డి జీవితం సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తి



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి (బీఎన్ రెడ్డి) జీవితం నేటి రాజకీయ సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని ఎంసీపీఐ (యూ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి అశోక్ అన్నారు. సోమవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బీఎన్‌రెడ్డి శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అశోక్ మాట్లాడుతూ.. బీఎన్‌రెడ్డి జీవితం భవితరాలకు ఆదర్శనీయమన్నారు.

నాడు వెట్టిచాకిరీ విముక్తి కోసం..

- రజాకారులకు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. నేడు భూస్వామ్య పెట్టుబడిదారుల నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వాలు రాజకీయ సామాజిక అంశాలతో పాటు ఆర్థిక విధానాలను మట్టుబెట్టే విధానాలకు ఒడిగట్టాయన్నారు.
- విదేశీ సంస్కరణలను ప్రవేశపెట్టి ప్రభుత్వరంగ సంస్థలను, ప్రజా వనరులను కొందరికే చెందేలా వ్యవహరిస్తున్నారన్నారు.
- బీఎన్‌రెడ్డి కోరుకున్న మార్పు నేటి పెట్టుబడిదారి, దోపిడీ వర్గ పార్టీల్లో కొరవడిందని వీటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాలని కోరారు.
- తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కందిమల్ల ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. నిజాం రజాకారులు, భూస్వాములను గ్రామాల నుంచి తరిమికొట్టేందుకు పోరాడిన అగ్రనాయకుల్లో బీఎన్‌రెడ్డి ఒకరన్నారు.
- కమ్యూనిస్టుల ఐక్యతకోసం పరితపించిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సీతారాములు, ఎంసీపీఐ(యూ) రవి, ప్రజాకవి జయరాజు, ఉపేందర్‌రెడ్డి, నల్లాసూర్యప్రకాష్, జస్టిస్ చంద్రకుమార్, చలపతిరావు, సుకన్య, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజు, మేకల శ్రీనివాసరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

కంటోన్మెంట్: దశల వారీగా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని బోర్డు సభ్యుడు రామకృష్ణ అన్నారు. కంటోన్మెంట్ ఐదో వార్డు వాల్మీకి సమాజ్‌లో రూ.8 లక్షల బోర్డు నిధులతో చేపట్టిన తాగునీటి పైపులైన్ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాల్మీకి సమాజ్‌లో తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించి, రాబోయే రోజుల్లో రెండు రోజులకోసారి మంచినీటి సరఫరా అయ్యేలా చూస్తామన్నారు.

కుల సంఘాల కేలండర్ల ఆవిష్కరణ





కవాడిగూడ: యాదవులు రాజకీయంగా విద్యా, ఉద్యోగ, సామాజిక రంగాల్లో రాణించాలని పలువురు నాయకులు సూచించారు. అఖిల భారత యాదవ మహాసభ ముషీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో నూతన కేలండర్‌ను ఆవిష్కరించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముషీరాబాద్ సీఐ జహంగీర్ యాదవ్, నగర అధ్యక్షుడు, మహేందర్‌యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, లీగల్ అడ్వైజర్ పాశం అనిల్‌యాదవ్‌లు హాజరయ్యారు. యాదవులు అన్నిరంగాల్లో రాణించేందుకు ఏకతాటిపైకి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. శ్యామ్‌యాదవ్, బలరాం, వెంకటరమణ, శ్రీకాంత్, మధు, రాజు, శ్రీనివాస్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

ఐక్యతతోనే హక్కులు సాకారం..

అంబర్‌పేట: కుల సంఘాల ఐక్యతతోనే హక్కులు, సమస్యలను పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కృష్ణమోహన్‌రావు అన్నారు. సమాజంలో ఐక్యమత్యం లేకుంటే తగిన గుర్తింపు, హక్కులు సాధించుకోలేమన్నారు. సోమవారం కాచిగూడలోని ఓ హోటల్‌లో జరిగిన తెలంగాణ మేరు సంఘం నూతన కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం బీసీలకు అనేక పథకాలు, ఆత్మగౌరవ భవనాలను ఏర్పాటు చేసి సముచిత గౌరవం ఇస్తుందన్నారు. ట్రస్ట్ చైర్మన్ నర్సింగ్‌రావు, అడహక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్లు ఎస్.బి. సంఘేవర్, ప్రతినిధులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, కీర్తిశేఖర్, కె.లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి..

చిక్కడపల్లి: పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ జవహర్‌నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కేలండర్‌ను సోమవారం టీఆర్టీ గ్రాండ్ వార్డ్ కార్యాలయంలో ఆవిష్కరించారు.జవహర్‌నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పాపయ్య, కోశాధికారి భిక్షపతి, కార్యవర్గ సభ్యులు రాజ్‌మోహన్, అనిల్‌కుమార్, కెప్టెన్ శ్రీను, సన్నాపురం వెంకటేష్ తదితరులున్నారు.

ముషీరాబాద్: న్యూ అభ్యుదయ సెంట్రింగ్ అండ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన కేలండర్‌ను రాంనగర్‌లో ఆవిష్కరించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వాసుదేవ్, యాదగిరి, నర్సింహ, షమీమ్, బండారి నారాయణ, రాములు, సదానంద్, శ్రీనివాసులు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల డైరీ, కేలండర్ ఆవిష్కరణ..



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ తెలంగాణ – 2023 డైరీ, కేలండర్‌ను సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో ఆవిష్కరించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఎంపీ నర్సింగరావు, నాయకులు సుధాకర్, పూర్ణచందర్‌రావు, లక్ష్మయ్య, సూర్యనారాయణ, జ్ఞానేశ్వర్, కృష్ణప్రసాద్ తదితరులున్నారు.